అరుణా

స్త్రీల
ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
100-జి.ఎన్.రోడ్. మదరాసు 17.

1969 లో మీ అదృష్టము

ఏదైన ఒక పుష్పం పేరును, మీ విరునామాయును వ్రాసిన ఒక పోస్టుకార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషను, బదిలీ, సంతానం, వివాహ సౌఖ్యం మొదలైన వివరములు, దుష్టగ్రహ వీక్షణలకు శాంతివిధానములతో పాటు రు. 1—25 పై. లకు పంపగలము. పోస్టేజి అదనం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు.

PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi (A.P.)
P.B. No. 86, JULLUNDUR CITY

మీకు సంతానం లేదా!



స్త్రీ సంజీవి
నెం. 2
సంతాననిధి

అమూల్యము, శక్తివంతమునైన మూలికల యోగము. ఆపరేషన్‌లు చేయించి, విరాశ చెందిన సోదరీమణులు సంతానవతులై యోగ్యతాపత్రము లిచ్చియున్నారు.
వెల: రు. 10/- పోస్టేజి ప్యాకింగ్ అదనం.
శ్రీ నాగార్జున మూలికా కుటీరం,
రైల్వేస్టేషను వద్ద, రామాలయం వీధి,
తెనాలి-2.



"జయా!"

ఉలిక్కిపడి వెనుతిరిగి చూసింది జయప్రద.

గుమ్మానికి రెండువైపులా చేతులాన్చి నిలబడి ఉన్న జగదీష్ ఆమె కన్నుల్లోకి అనురాగంగా చూసేడు.

అనుకోని హఠాత్పరిణామానికి ఒక్క క్షణం తబ్బిబ్బయి, అతని కళ్లల్లోని అనురాగాన్ని జీర్ణించుకోలేక చూపులను నేల వాల్చిం దామె.

అక్కడినించి కదిలివచ్చి ఆమె భుజాలమీద అనునయంగా చేతులుంచి, "ఆశ్చర్యపోతున్నావా, జయా? నిజమే. నా ప్రవర్తనలో నువ్వు స్థిరీకరించుకున్న అభిప్రాయాలు వేరు!" అన్నా డతను.

బలవంతంగా కనురెప్పలెత్తి చూడలేక చూసిం దతనివైపు ఆమె.

"మీరు . . ." అంతకంటే సాహసించలే దామె పెదిమలు.

"నువ్వు చెప్పబోయేది నాకు తెలుసు! కానీ నేనూ మనిషినే, జయా! నాకూ కొన్ని తీరని ఆశలున్నాయి. అవి తీరేందుకు ఇంతకంటే మార్గం లేదు. సరే, పోనీయ్. దానికేంగాని, ఇంతకూ నీ అభిప్రాయ మేమిటి?"

ప్రశ్నార్థకంగా చూసింది.

"అదే . . . చదువు విషయంలో!"

కొన్ని క్షణాలు తటపటాయించి తెచ్చిపెట్టుకున్న ధైర్యంతో అన్నది: "నాకు చదవాలనే కోరిక లేదు. మీ బలవంతంవల్ల తెచ్చిపెట్టుకున్నా, సాగుతుందనే నమ్మకం అంతకన్నా లేదు."

"అదే ఎందుకు లేదని అడుగుతున్నా? ఎందుకీ నిరుత్సాహం? చదవాలనే కోరిక ఉండీ పరిస్థితులు కలిసిరాక ఎంతమంది అఘోరిస్తున్నారో తెలుసా? నా మాటమీద ఏమాత్రం గౌరవమున్నా నువ్వు బి. ఎ. పాసయితీరాలి. మీ నాన్న పెళ్లిలో ఇస్తానన్న లాంఛనాలు ఈ రూపేణా అయినా వసూలు చేయాలి."

దెబ్బతిన్నదానిలా చూసింది జయప్రద.

ఆమె అధరాలు అభిమానంతో ముడుచుకున్నాయి.

చేతులు వెనక్కి కట్టుకుని ఎటో చూస్తూ అన్నాడు తిరిగి అతనే:

"ఈ విషయంలో నే నింత కఠినంగా ఉన్నానని నువ్వనుకున్నా దిగులుపడను. సాయంత్రం మీ నాన్నతో ఈ విషయమై మాట్లాడుదామనుకుంటున్నాను."

ఎన్నో అనాలనీ, సూటిగా నిలవేసి మాట్లాడాలనీ తొందరచేస్తోంది మనస్సు. పెదవులు అసహ్యంతో బిగుసుకుపోయి మాట పెగిలి రాలేదు. అక్కడినుండి వడివడిగా వెళ్లిపోయింది జయప్రద. ఆమె వెళ్లిన వైపు చూసి, ఆ నడకలోని తిరస్కృతికి బుసకొట్టేడు జగదీష్.

• • •

పళ్లెంలోని మల్లెల్ని దారంతో బంధిస్తూ ఆలోచిస్తోంది జయప్రద. 'అతను వస్తున్నట్టు ఉత్తరం చదవగానే ఎంత సంతోషపడింది తను! ఎన్ని కలలు కన్నది! కొత్తకాపరం గురించి ఊహలతో, మధురమైన అనుభవాలకోసం ఒళ్లంతా కళ్లు చేసుకుని ఎదురుచూసింది, పెళ్లయిన ఏడాది తరవాత మొదటిసారిగా అత్తవారింటికి వస్తున్న జగదీష్‌ను గురించి! కానీ . . . ఇదేమిటి? ఇంకా అతను మరిచిపోలేదా? తనకంటే ఆ లాంఛనాలే ఎక్కువా? ఎంతటి కఠిన మనస్తత్వం! ఇవతలి మనుషుల కష్టసుఖాలతో అవసరం లేదా? చదువుకున్నవాడు, అంతో ఇంతో సంస్కారమున్నవాడు ప్రవర్తించే తీరు ఇదేనా?

నాన్న?

నాన్న ఏం చేస్తాడు? ఎలా భరిస్తాడీ అవమానాన్నీ భారాన్నీ! వచ్చే ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ. ఇటువంటి పరిస్థితుల్లో ఏ పద్ధతి అవలంబించాలి?

"జయప్రద, బి. ఏ. అని నా భార్యకో క్వాలిఫికేషన్ ఉంటే నా కెంతటి గర్వకారణమో ఊహించు, జయా. మా క్లోజ్‌ఫ్రెండ్ భార్య మిసెస్ విలాసిని సురేష్ ఎమ్. ఏ. ఎంత సోషల్‌గా ఉంటుందనీ!"

జగదీష్ వ్రాసిన ఉత్తరంలోని వాక్యాలు గుర్తు వచ్చాయి జయప్రదకు. అప్రయత్నంగా కనులు చెమర్చాయి. "ఆ కోరికవెనక ఎంతటి ప్రతీకార బడబానలమో!"

"అక్కయ్యా!" భారతి పిలుస్తూ పరిగెత్తుకు వచ్చింది.

చీరచెరగుతో కనులు అద్దుకుని, "ఏమిటమ్మా?" అని అడిగింది జయప్రద.

"బావకు కాఫీ ఇమ్మంటూంది అమ్మ."

"ఇచ్చి రా!"

"అమ్మో! నాకు భయం, బాబూ! నువ్వెళ్లి ఇచ్చి రా!"

"ఎందుకే భయం?" నవ్వింది.

"ఏమో! అదంతా నాకు తెలీదు. నేను ఆడుకోటానికి వెళుతున్నాను. నువ్విచ్చుకున్నాసరే, మానుకున్నాసరే!" తుర్రుమంటూ పరిగెత్తి వెళ్లిపోయింది భారతి.

వంటఇంట్లోకి వెళ్లి కాఫీగ్లాసు తీసుకుని తల్లితో అన్నది జయప్రద:

"ఇప్పుడేం కాఫీ, అమ్మా? ఇంతాలస్యం చేశావేం?"

"ఏం చెయ్యను, తల్లీ? కాఫీపొడి అయిపోయింది. ముందుగా చెప్పలేదేమని మీ నాన్న కేకలేస్తారు. నాకు గుర్తుండి చావదు. పక్కింటి పిల్లాడిచేత తెప్పించేసరికి ఈ జామయింది."

ప్లేటులో ఉప్మా సర్ది చేతి కందిస్తూ జవాబిచ్చింది తల్లి సుందరమ్మ.

జయప్రద మరి మాట్లాడలేకపోయింది. గదిలోకి వచ్చి జగదీష్ కూర్చునిఉన్న కుర్చీపక్కగా పెట్టింది రెండూ.

"అబ్బ! ఆరుగంట లవుతూంటే ఇప్పుడేం కాఫీ? నా కవసరం లేదు" అన్నా డతను విరాగ్గా.

"పోనీ, వంటయింది. భోజనం వడ్డించమంటారా?"

"ఇప్పుడేం భోజనం? ఆకలవద్దూ?"

"పోనీండి! ఇక్కడ కాఫీ అలవాట్లు ఎవరికీ లేవు అందువల్ల మీ కే టైములో ఇవ్వాలో మా అమ్మకి తెలియలేదు. ఇవాల్టికి తీసుకోండి!"

"ఏమిటే బలవంతం? నాకు వద్దని చెప్పటం లేదూ?"

భారంగా నిట్టూర్చి తిరిగి కాఫీ, టిఫినూ తీసుకుని అక్కడినించి వెళ్లబోయిన జయప్రద అతను

స్త్రీ హృదయం వెన్నవంటిది. అనురాగంతో, ఆత్మీయతతో అక్కున చేర్చుకున్న భర్త సాన్నిధ్యంలో కరిగిపోతుంది. కానీ చేసుకున్న భర్తలో అవే కరువైనపుడు, ఆమె హృదయం పాషాణం వలె మారిపోతుంది. వజ్ర సదృశమైన ఆ వనిత హృదయాన్ని భేదించడం మగాడివల్ల కాదుగదా, అతన్ని సృష్టించిన బ్రహ్మతరం కూడా కాదు.

పిలవటంతో ఆగి వెనక్కి తిరిగింది.

"సినిమాకి వస్తావా?"

"ఏ సినిమాకి?" ఆశ్చర్యంగా అడిగింది.

"హిందీ పిక్చర్‌కి!"

"నాకు హిందీ అర్థంకాదు!"

"నాకుమాత్రం అర్థం అవుతుందేమిటి? ఏదో తమాషాకి!"

సంశయంగా నిలబడి ఏదో ఆలోచిస్తూన్న ఆమెను చూస్తూంటే ఒళ్ళు మండింది జగదీష్‌కి.

"మొగుడితో సినిమాకి వెళ్ళటానికికూడా సంశయమేనా?" అదిరిపడింది.

"అన్నానా?"

"అనక్కర్లేదు! ఆ మొహం చూస్తూంటే తెలియటంలేదూ?"

"సరే, వెళదాంలెండి! దీని కింత రాద్ధాంత మెందుకూ?"

"నా రాద్ధాంతం? చాలావరకు వచ్చిందే వ్యవహారం!"

జయప్రద ఇక అక్కడ నిలవలేక వెళ్ళిపోయింది.

ఎంత పొగరు!

ఎంత అహంకారం! తన మాటంటే పిసమెత్తయినా లక్ష్యంలేదు.

ఉడికిపోయాడు జగదీష్.

వాకిట్లో ఆగిన రిక్షావంక చూస్తూ మారాం చేయ నారంభించింది భారతి.

"అక్కయ్యా! నేనుకూడా వస్తానే! నన్నూ తీసుకెళ్ళవే."

"ఉష్! బావ కోప్పడతారు. ఇప్పుడు కాదమ్మా! తరవాత మనిద్దరం వెళదాంలే!"

"ఊఁ. . . నే నిప్పుడే వస్తాను. తీసుకెళ్ళవా? తీసుకెళ్ళవా?. . ." జాలిగా రాగం తీస్తూంది.

గులాబిరంగు వుల్‌వాయిల్ చీరె కుచ్చెళ్ళు సర్దుకుంటూ, "మా భారతి మంచిపిల్ల కదూ! నా మాట వింటుందమ్మా!". . . అన్నది అనునయంగా.

"నేనుకూడా వస్తానూ." శ్రుతిమించి రాగాన పడింది.

తల్లి, అక్కయ్య ఎన్ని విధాలా చెప్పినా ఊరుకోవటం లేదు.

"పోనీ, దాన్నికూడా తీసుకెళితే?" అడిగింది భర్తని జయప్రద.

"ఇంకేం? ఇంట్లో అందర్నీ ప్రయాణం చేయించు! అందరం కట్ట గట్టుకుని గంగలో దిగుదాం!" విసురుగా అతనిచ్చిన సమాధానానికి చివుక్కుమన్నది ఆమె మనసు.

"చిన్నపిల్ల ... సరదాపడుతూంది!" సమర్థించ బోయింది.

"ఇద్దరూ వెళ్ళండి అంత సరదాగా ఉంటే! ఛీ ఛీ! ఇలాంటి డర్టీపెలోస్‌తో ఎంత కష్టమో!"

అతని దూకుడుమాటలకు రాతిబొమ్మలా నిలబడిపోయింది. కొన్ని క్షణాల తరవాత వీథివాకిట్లో నుంచి రిక్షావాడి కేకలు వినిపించాయి.

"ఏమిటే? వస్తావా, రావా? ఏదో ఒకటి చెప్పేయ్!"

"వస్తాను, పదండి!" ఆ మాటల్లోని నిస్సహాయత అతను గుర్తించలేదు.

భారతి గగ్గోలుపెడుతున్నా లక్ష్యపెట్టకుండా అతనితోపాటు రిక్షా ఎక్కింది. కదిలింది రిక్షా.

ఇంటర్వెల్‌దాకా ఇద్దరూ మాట్లాడలేదు.

స్లైడ్స్ వేస్తూంటే పరాగ్గా చూస్తూంది జయప్రద.

"జయా!" నెమ్మదిగా పిలిచా డతను.

"ఊఁ!"

"రేపు ఉదయం నే వెళ్ళిపోతున్నాను."

సమాధానం తోచలే దామెకు. మౌనంగా ఊరుకుంది.

"మళ్ళీ నువ్వు బి. ఎ. అయిన తరవాతనే మన పునస్సమాగమం. ఈలోగా నీ కృషివల్ల విజయం సాధించాలి. దీనివల్ల నా కోరికా నెరవేరుతుంది. అటు మా అమ్మా, నాన్నలకు సంతృప్తీ కలుగుతుంది. ఏమంటావు?"

"అంటే, మామగారూ వాళ్ళూ. . ."

"అవును. మీ నాన్న పెళ్ళిలో లాంఛనాలరూపేణా ఇవ్వవలసిన మొత్తం దాదాపు వడ్డీతోసహా వెయ్యి రూపాయలు ఇంతవరకూ ముట్టచెప్పలేదని కోపంగా ఉన్నారు. అయినా మీ నాన్న కిదేం న్యాయం? అల్లుడి నిలా తిప్పలు పెట్టటం ఏమన్నా బాగుందీ? ఇచ్చిన మాట తప్పి, ఇప్పుడు నిన్ను నాతో కాపరానికి పంపుదాం అనుకుంటున్నారు కదూ? నే నెలా ఒప్పుకుంటా ననుకున్నారు?" అతని కంఠంలోని కఠినత్వానికి కనులు చెమర్చగా చటుక్కున తల తిప్పేసుకుంది. కొన్ని క్షణాల అనంతరం అన్నది నెమ్మదిగా:

"మీ దృష్టిలో లాంఛనాలకుతప్ప, మనిషంటే విలువ లేదా?"

"మనిషి కో విలువకూడానా? అది ఎందుకు పనికి వస్తుంది? నువ్వేన్నయినా అను. డబ్బు విలువముందు మనిషేపాటి?"

అతని విపరీత మనస్తత్వానికి బాధగా నిట్టూర్చింది జయప్రద.

'శక్తి ఉన్నంతవరకు చదివించారు తన్ని నాన్న. నిజానికి స్కూల్‌ఫైనల్ పాసయిన తను అంతకంటే ఎక్కువ కోరికలు పెంచుకోలేదు. విజ్ఞానానికి, డిగ్రీలకు అంతంటూ ఎక్కడ?

'బి. ఎ. ! అంటే పి. యు. సి.తో సహా నాలుగు సంవత్సరాలు! నాన్న కీ భారం చాలు, జీవితాంతం కుంగిపోటానికి.' జయప్రద ఆలోచనలు ఇలా ఉండగానే తెరమీద "ది ఎండ్" కనిపించింది.

* * *

రాత్రి భోజనాల అనంతరం పాలగ్లాసు పట్టుకునివస్తూన్న జయప్రదని చూస్తూనే జగదీష్ అన్నాడు నవ్వుతూ:

"నేను రేపు వెళ్ళిపోతున్నాను. ఈ సంగతి మీ నాన్నతో చెప్పి, నీ చదువు విషయంలో నా నిర్ణయాన్ని చెప్పు! నా ఆశయం నెరవేరిన తరవాతనే మిగిలిన సరదాలన్నీ! అప్పటిదాకా గుడ్‌నైట్!" తలుపులు మూసుకున్నాడు.

తెల్లని జార్జెట్‌చీరెలో అప్సరసలా మెరిసి పోతూన్న జయప్రద తెల్లబోయింది. అభిమానం, అవమానాలతో ఒళ్ళంతా కుంచించుకుపోయింది. అతని మూర్ఖపు పట్టుదలకు మనసు గాయపడింది. అక్కడినించి కిందికి వెళ్ళటానికి మనసొప్పలేదు. ఒకవేళ వెళ్ళినా తల్లి దీనమైన చూపులు, తండ్రి ఆవేదన తను భరించలేననుకుంది. నెమ్మదిగా అక్కడే గుమ్మం ఆనుకుని కూర్చుండిపోయింది.

జగదీష్ !

ఎన్ని ఆలోచనలు రేపాడు తనలో! చామనచాయ రంగులో, ఆరడుగుల విగ్రహంతో చూపరుల నాకర్షిస్తూ, సంఘంలో గౌరవం కల హోదా కల ఉద్యోగం చేస్తూ, తనని వివాహం చేసుకోవటం తన అదృష్టం అనుకుంది పెళ్ళిలో. ఆ భావన పూర్తిగాక మునుపే, పందిట్లో లేవదీశాడు పెద్ద కలవరాన్ని జగదీష్ తండ్రి భూషణరావు. లాంఛనాలన్నీ సక్రమంగా జరపనిదే పిల్లని మూడు నిద్దర్లకు తీసికెళ్ళమంటూ, అప్పగింతల సమయంలో అత్తగారికీ, ఆడబిడ్డలకీ చీటీరనికెలగుడ్డలూ, వాయిల్‌చీరెలూ పెట్టారని విసిరి తన తండ్రి మొహాన గిరాటెయ్యటం జయప్రదకు బాగా గుర్తు.

భూషణరావు స్థితిపరుడు! అంతో ఇంతో పిత్రార్జితంకాక తన స్వార్జితమే కావలసినంత ఉన్నది. అలాంటివారితో వియ్యం తమ ఏనాటి పుణ్యమో అని మురిసిపోయాడు జగన్నాథం. తన సర్వస్వం అని భావించే ఒక్క ఎకరం మాగాణిభూమిని అమ్మి, అయిదు వేల కట్నంగా భూషణరావు చేతుల్లో పోశాడు, మిగిలిన లాంఛనాలు జరపలేకపోతానా అనే నమ్మకంతో. కానీ జగన్నాథానికి విధి ఎదురు తిరిగింది. పోయిన చోటల్లా చుక్కెదురు. అప్పు పుట్టలేదు. హతాశుడయ్యాడు. మిగిలింది అవమానం, అర్ధింపులు, కన్నీళ్ళు.

* * *

భారతి చిరిగిన గౌను కుడుతూన్న జయప్రద తండ్రి పిలుపుతో కిందికి దిగి వచ్చింది. చేతిలోని కవరును అందిస్తూ, "అల్లుడు రాసినట్టున్నాడు. అన్నట్టు, అమ్మాయ్, మొన్న నీతో ఘర్షణ పడ్డాడా?" కూతురి ముఖంలోకి సూటిగా చూస్తూ అడిగా రాయన.

కంగారునీ, ఆశ్చర్యాన్నీ కప్పిపుచ్చుకుని, "అబ్బే, లేదే. . . నీ కా అనుమానం ఎందుకు వచ్చింది, నాన్నా?" అన్నది.

"మరేం లేదమ్మా! అల్లుడు నాకూ రాశాడు."

గొల్లపూడి రాజ్యలక్ష్మి




జేబులోని కార్డు తీసి అందించాడు కూతురికి.

అది చదువుతూనే జయప్రద ముఖం వాడిపోయింది. ఏదో చెప్పాలనే ఉద్వేగం కలిగినా, బలవంతాన నిగ్రహించుకుని చకచకా మేడమెట్లు ఎక్కి తన గదిలోకి వచ్చి పడింది.

కవరు విప్పింది.

"జయా! మీ నాన్న ఉత్తరంలో వ్రాయవలసిన వన్నీ వ్రాశాను. అవి అక్షరాలా అమలుజరిగిననాడే మన (మీ) జీవితాల్లో వసంతం తొంగిచూసేది. నువ్వు ఈపాటికి చదువు ప్రారంభించి ఉంటావను కుంటాను. ఒకవేళ అశ్రద్ధ చేస్తే మొదలుపెట్టు.

ఇక్కడి స్నేహితులంతా 'మీ మామగా రేం పెట్టారు?' అంటూ నన్ను రాగానే ఉక్కిరి బిక్కిరి చేశారు. మొండిచెయ్యి చూపటం ఇష్టంలేక ఏవో చెప్పి సర్దేశాను. అల్లుడి నెలా గౌరవించాలో తెలియని మీ నాన్న నా మామగారు కావటం నా దురదృష్టం! ఇక నీ గురించి నా అభిప్రాయం ఇంకా స్థిరీకరించుకోలేదు. నా అభిప్రాయాలకు, ఆశయాలకు, నా ఇష్టానిష్టాలకు అనుగుణంగా రూపు దిద్దుకుని నా అడుగుజాడల్లో నడిచిననాడు నా దేవతవే అవుతావు.

—జగదీష్."

ఉత్తరం చేతిలో ఉంచుకుని ఆలోచనలో పడింది జయప్రద. ఉత్తరంలోని విషయాలు మనస్సు కలిచి వేస్తున్నాయి. ఎటూ తేల్చుకోలేని క్లిష్టపరిస్థితి. ఇటు తండ్రిని బాధించటమా? అటు భర్తను నొప్పించటమా? ఏది దారి?

చదువు! చదువు!

ఎందుకొచ్చింది?

నాన్న నెలా అడుగుతుంది పరీక్షఫీజుకు డబ్బు? ఒకవైపు రామన్నయ్యకు కాలేజీఫీజులు! ఇటు రమణి, భారతి, బాబుల స్కూల్ ఖర్చులు. సంసారానికి కావలసిన అవసరాలు! నాన్నెలా భరించగలడు?

ఎందు కిలా ప్రవర్తిస్తున్నా డితను?

ఆ రోజంతా మనసులో ఈ ప్రశ్నే మెదిలింది జయప్రదకు. రాత్రి భోజనాల సమయంలో జగన్నాథంగా రన్నారు:

"అమ్మాయ్, జయా! అల్లుడు రాసినది నిజమేనా?" కూతురివైపు నిదానంగా చూశారు.

"నిజమే, నాన్నా!" అతి ప్రయత్నంమీద చెప్పింది జవాబు.

"ఇంతవరకూ నాకు చెప్పలేదేం, తల్లీ?"

ఆయన కంఠస్వరంలోని ఆర్ద్రత, మంచితనం భరించలేకపోతూం దామె.

"ఏమని చెప్పాలి, నాన్నా? సాధ్యంకాని కార్యాలకు ప్రాధాన్యం ఇవ్వటం దేనికి?"

"ఎందుకు సాధ్యం కాదమ్మా? మానవుడు తన ప్రయత్నం తాను చేయాలి, మిగిలిన భారాన్ని దైవంపై ఉంచి."

"నాన్నా! మీ అభిప్రాయం తెలుసుకున్నాను. కాని నే నందుకు ఎంతమాత్రం ఒప్పుకోను. ఇప్పు డీ చదువులు చదివి ఎవర్ని ఉద్ధరించటానికి? దేనికైనా అర్థం ఉండాలి కదా!"

"నువ్వు పూర్తిగా ఆలోచించటం లేదమ్మా. ఎవర్ని ఉద్ధరించటానికీ కాదు. నీ జీవితం నువ్వు పరిదిద్దుకోవటానికి, నిలుపుకోటానికి. అవలైనా అతని తప్పేం లేదు ఇందులో. నేనే...నేనే మాట నిలుపుకోలేని వాణ్ణి అయ్యాను. అశక్తుడిలా మిగిలిపోయాను." బాధగా నిట్టూర్చారు.

తండ్రి ఆవేదన అర్థంచేసుకున్న జయప్రద మనసు సంక్షోభంతో తల్లడిల్లింది. 'తను వీళ్ల కడుపున పుట్టి ఇంత అశాంతికి హేతువు కాకుండ ఉండవలసింది. కానీ ఎలా? ఎలా? ఏం చేయగలదు తను? ఎలా పరిష్కరిస్తుం దీ సమస్యను? ఆర్థికంగా చితికి పోయిన ఈ కుటుంబానికి మరీ భారంలా తయారైంది. తను ఏం చేయగలదు?'

వికలమైన మనస్సుతో అన్నం రుచించక, కంచం



చేయి కడుక్కొని లేచిపోయింది జయప్రద.

• • •

చేతిలో పుస్తకం ఉన్నా దృష్టి మరోవైపు మళ్ళి మనసును ఆలోచనల వలయంలోకి తోస్తూంది. కిందినించి వినిపించే కేక లెవరిదో జయప్రదకు తెలియ "అబ్బసర్ది చెబుతూన్న తల్లి గొంతులోని వెయ్యనే!"

బాధ అర్థం కాకపోలేదు. ఇలాంటి ఇబ్బందులకు తోడు లేవ చదువు నెత్తినబడిన తండ్రి పరిస్థితి గురించి ప్రతి క్షణం ఆలోచించకుండా ఉండలేక పోతూంది. ఆలోచించినకొద్దీ అపరాధమంతా భగవంతుడి దనిపించింది. అనిపించినప్పుడల్లా 'ఈ స్త్రీజాతి నింతటి క్లిష్టపరిస్థితులలో, బంధనలలో సృష్టించేవేమయ్యా? ఒకవేళ సృష్టించినా ఈ దయార్ద్రహృదయాన్నెందుకు ఉంచావు? ఆలోచనలకు నిలయమైన ఈ మనస్సు నెందుకు ఇచ్చావు? ఇవతలి వ్యక్తుల ఆలోచనల్ని గ్రహించే ఈ నేర్పుదేని కోసం? అన్నీ తెలుసుకుని ఆవేదనతో అఘోరించమనా?' అని అనుకునేది కసిగా. ఈసారి అలానే నిలదీసింది భగవంతుణ్ణి. "భగవాన్! నా కీ స్త్రీజన్మ నెందుకు ఇచ్చావు, తండ్రీ? మగవాణ్ణై పుట్టినా, నాన్న అమ్మల కీ బాధ తప్పిపోయి ఉండేది. స్త్రీ మనసు దుర్బలమవటంతో పరిస్థితులతో కఠినంగా పోరాడలేక తలవంచి ఆహ్వానిస్తూంది. నన్నీ స్థితిలో నిలబెట్టి పరీక్షిస్తున్న నువ్వు కఠిన పాషాణుడివి!"

జయప్రద ఈ రీతిలో ఆలోచిస్తూంటే కిందనుండి కేకలు తారస్థాయి నందుకున్నాయి. చేతిలోని పుస్తకాన్ని అవతల పడవేసి గబగబా మెట్లు దిగి కిందికి వచ్చింది.

పాలమనిషి కాంతమ్మ అవతారం అపర రుద్రకాళిలా ఉంది. తల్లి సుందరమ్మ చిన్నబుచ్చుకున్న ముఖంతో, దిగులు గూడుకట్టుకున్న కళ్లతో ఓ మూలగా నిలబడిఉన్నది.

జయప్రదను చూస్తూనే అన్నది కాంతమ్మ:

"చిన్నమ్మాయిగారూ! మీరైనా చెప్పండి! ఇదేటి న్యాయం? నాలుగు నెలలకాణ్ణుంచి సిల్లి గవ్వయినా సెల్లిబెట్టలేదు. నేను రేపు పాలు తీసుకు రానేరాను. డబ్బు ఇవ్వాలి, నేను తేవాలి."

"ఏమిటే గందరగోళం, కాంతమ్మా? ఇలా కేక లేస్తే నువ్వూ మేమూ అల్లరిపాలు కావటం తప్పించి ప్రయోజనం ఏమిటి? నీ నిజాయితీ మాకు, మా మంచితనం నీకు తెలియదా? ఇవాళ తొందరపడి నలుగురి నోళ్లల్లోను పడతావా? నాన్న ఊరికి వెళ్లారు. రాగానే ఇస్తామని చెప్పటంలేదూ?"

"ఏమోనమ్మా! నా కియ్యాళ అర్జెంటుగా కావలిసి వస్తేని. పోనీ, ఒక్క పది ఉన్నదేమో చూడండి. అవతల మా మామ ప్రాణంమీదికొచ్చేడు."

జయప్రద మూర్ఛురాలిలా కొన్ని క్షణాలదాకా అలానే నిలబడి చటుక్కున లోపలికి వెళ్లింది ఏదో గుర్తువచ్చినదానిలా. పది రూపాయల కాగితం కాంతమ్మ చేతికందిస్తూంటే సుందరమ్మ గుడ్లప్పగించి నిలుచుంది. కాంతమ్మ వెళ్లిపోయింది.

తిరిగి మేడమీది గదిలోకి వెళ్లిపోతున్న కూతుర్ని నిలదీసింది సుందరమ్మ.

"ఎక్కడిదే నీ కీ డబ్బు?"

"ఎక్కడిదైతే ఏం లేమ్మా! ఇప్పటి కీ గొడవ తప్పింది కదా?"

వస్తూన్న నిట్టూర్పు నణచుకుంటూ అన్న దావిడ:

"గొడవలకి అంతంటూ ఎక్కడ ఉంది? నిన్న ఇల్లుగలాయన వచ్చి వెళ్లాడు. పచారీకొట్టువాడు మనిషిని పంపించాడు. ఇప్పు డీ పాలమనిషి! రేపు బొగ్గులమనిషి!! ఈ మధ్యతరగతి కుటుంబాల కీ పత్తుస్యలనించి మోక్షం లేదు. ఈ జీవితయాత్ర ఇలా సాగుతూండవలసిందే!"

"ఆలోచిస్తూంటే నా కోటి అనిపిస్తూందమ్మా! మనం చేజేతులా తెచ్చుకొనేది కొంత. మరికొంత




మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL




వైద్యరీత్యా నిరూపిత-మైన
స్ట్రెప్సిల్స్
ప్రత్యేకమైన రెండు యాంటిసెప్టిక్స్‌తో కూడిన
స్ట్రెప్సిల్స్ దగ్గు, గొంతునొప్పుల సూక్ష్మక్రిములను
అత్యంత త్వరితంగా సంహరిస్తుంది.
స్ట్రెప్సిల్స్



CMBS-9-152 TEL


అన్యాయంగా వదేదిని."

ఆశ్చర్యంగా చూస్తూ, "ఎవరైనా కావాలని కోరుకుంటారుటే ఇలాంటి పరిస్థితుల్ని? అర్థం లేకుండా మాట్లాడుతావేం?" అంది.

"నిదానంగా ఆలోచిస్తే అర్థమౌతుంది. ఆడపిల్లని పెళ్ళిళ్ళంటూ ఉన్నదంతా ఊడ్చి ఇచ్చివేస్తే ఏమవుతుంది? ఆడపిల్లకూడా ఒక వ్యక్తిత్వంగల మనిషే! మగవాడికిమల్లే చదువూ సంధ్యా చెప్పిస్తే తన జీవితాన్ని సక్రమంగా తీర్చి దిద్దుకొనే సామర్థ్యం ఉంటుందని ఏనాడు ఈ మధ్యతరగతి తలిదండ్రులు గ్రహిస్తారో, ఆనాడు ఇలాంటి ఈతిబాధలు కొంతవరకైనా తగ్గిపోతాయి. ఆడపిల్ల పుట్టిననాటి నించీ అధైర్యాన్ని, భయాన్ని, దుర్బలత్వాన్ని నూరి పోస్తున్నారు, నేరిపిస్తున్నారు. ఇంకెలా బాగుపడతాయి ఈ జీవితాలు?"

ఆశ్చర్యంతో స్థాణువులా చూస్తూ వింటున్న సుందరమ్మ తేరుకుని అన్నది:

"ఆడపిల్ల ఆడపిల్లగాక మగాడెలా అవుతుందే?"

"ఇదిగో, ఈ అభిప్రాయమే మారిపోవాలి. ఎందుకు కాకూడదు? మగవాడితో సమానంగా చదువుకోగలదు. ఉద్యోగం చేయగలదు. అంతకంటే ఎక్కువగా మంచి చెడ్డలు తెలుసుకోగలదు. సమస్యల్ని పరిష్కరించు కోగలదు. ఇందుకుగాను మొదటినించీ ధైర్యాన్నీ, లక్ష్యాన్నీ నేర్పాలి. స్త్రీలో ఎప్పుడైతే ఈ తెగువ, మగవాళ్ళ నిరంకుశ ప్రవర్తనకు నిరసన మొదలవుతాయో అప్పుడే ఈ సంఘం బాగుపడుతుంది. అసలు ప్రతి స్త్రీ యుక్తవయస్సులో వివాహం భర్త, పిల్లలు, గురించి ఆలోచించక 'తల్లి, తండ్రి సంసారస్థితిగతులు, తన బాధ్యత' గురించి ఆలోచించాలి. తమ వివాహం పట్ల ఎప్పుడైతే నిర్లక్ష్యవైఖరిని అవలంబిస్తారో అప్పుడే ఈ మగవాళ్ళు కాళ్ళబేరానికి వస్తారు. అలాంటి రోజులు రావాలేగానీ, అప్పుడీ కట్నాలసమస్యే ఉండదు. కొంతకాలం స్త్రీలిలా కఠినతరంగా ప్రవర్తించటం మొదలుపెడితే పురుషుల గతేమవుతుందో ఆలోచించుకో! వేలకు వేలు కట్నాలను ఎలా గుంజగలరో అర్థం చేసుకోమ్మా! లోకంలో ఎన్నో కుటుంబాలలో కట్నాలరూపంలో ఎన్ని దురాగతాలు జరుగుతున్నాయో. ఎన్ని సంసారాలు ఛిద్రమవుతున్నాయో ఎవరికి తెలుస్తుంది?"

ఆవేశాన్ని అణుచుకుంటూ చివరిమాటగా, "ఆ సంసారాల్లో మనదీ ఒకటేనమ్మా" అంటూ అక్కడ నిలవలేక చివాలున వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది జయప్రద.

సుందరమ్మ నిలువునా నిర్ఘాంతపడి నిలబడిపోయింది. తరవాత అనుకుంది భారంగా:

'తనా డబ్బు సంగతి ఎత్తవలసిందికాదు. దాని మనస్సులో ఎన్ని అగ్నిపర్వతాలున్నాయో! అవును. ఇంటికి పెద్దపిల్ల. మంచీ చెడ్డా ప్రత్యక్షంగా గమనిస్తూంది. మరోవైపు అల్లుడి ప్రవర్తన ఆ తీరుగా ఉంది. ఈ పరిస్థితుల్లో జయ మనసు ఎంత చితికిపోతూందో! పిచ్చితల్లి!'

గదిలోకి వచ్చిపడ్డ జయప్రద మనసు దుఃఖంతో నిండిపోయింది. మనసులోని భారం తరిగేలా వెక్కి వెక్కి ఏడ్చింది కొంతసేపు.

మనిషి కష్టాలకు భగవంతుడీ కన్నీళ్ళ——

పెట్టాడు కనక జీవచ్ఛవంలా అయినా బతుకుతున్నాడీ మానవుడు. అదికూడా కరువైతే? ఆ పరిస్థితి ఊహించటమే భయంకరం!

సంధ్యచీకట్లు కమ్ముకొంటున్నయ్ నలు దిశలా. దిగులుగా మంచంమీద పడుకొన్న జయప్రద నిర్లిప్తంగా కిటికీలోనించి వీధిలోకి చూస్తూంది. మహా ప్రవాహంలా సాగిపోతున్న జనాన్ని చూస్తోంది నిరాసక్తిగా. 'ప్రతి మనిషికీ ఏదో విధమైన బాధ, నిరాశ, కష్టం, దిగులు ఉంటాయి. అయినా నిర్లక్ష్యం చేయాలని ప్రయత్నిస్తూ మరింత బాధం పాలవుతున్నారు' అనుకుంది. ఎక్కువసేపు ఆమె ఆలోచన లిలా సాగకుండానే భారతి వచ్చింది గదిలోకి.

"అక్కయ్యా! అమ్మ పిలుస్తూంది!" అన్నది దగ్గిరగా వచ్చి.

"ఎందుకు?" ఉదాసీనంగా.

"అన్నం తినవూ? మాకు ఆకలి వేస్తూంది అమ్మ మడి కట్టుకుంది." బద్ధకంగా ఉండి లేవబుద్ధి పుట్టకపోయినా లేవక తప్పింది కాదు ఆమెకు.

చెల్లెళ్లకు, తమ్ముడికి కంచాల్లో వడ్డించింది అన్నం. కలుపుకున్న అన్నంలో నెయ్యి వెయ్యమంటూ అడిగింది రమణి.

నేతిగిన్నె ఖాళీగా ఉంది. నేతిగిన్నెను చూసింది అది ఖాళీగా వెక్కిరించింది. పొయ్యి దగ్గిర వంట చేస్తున్న తల్లి నుద్దేశించి అన్నది జయప్రద.

"అమ్మా! నెయ్యి అయిపోయినట్లుందే?"

"నిన్ననే పూర్తి అయింది. మళ్లీ తెప్పించేందుకు నాన్న ఊళ్లో లేరాయె. ఉండు. పక్కన సుభద్రమ్మగా రింట్లో అప్పు పోయించుకు వస్తాను." సాగకు మతడుతోన్న కళ్ళు తుడుచుకుంటూ సమాధానం ఇచ్చింది సుందరమ్మ.

"వద్దులేమ్మా! ఒక్క రోజుకు సర్దుకుపోలేమా ఇంతలోకే అప్పులకెందుకు బయలుదేరటం? అన్నట్టు నా దగ్గిర డబ్బు ఉంది. నే వెళ్లి తెస్తానుండు!"

"నీ కేం మతి పోయిందేమిటి? ఒక పక్కన చీకటి పడుతూంది. నువ్వెళ్లి తెస్తావా? చూసిన వాళ్లేమనుకుంటారు?"

"ఒకళ్లనుకునేదేమిటమ్మా? ఇంట్లో అవసరమైన వస్తువు తెచ్చుకోటంలో అమర్యాద ఏముంది?"

"ఇంతకు మునుపు ఎప్పుడైనా వెళ్లావా? ఇవాళ కొత్తగా వెళితే నీకేం తెలుస్తుంది?"

"ఇలా వెళ్లటం అలవాటు చేసుకుంటుంటే అన్నీ తెలుస్తాయి."

"ఏమిటో తల్లీ! నువ్వు ప్రతి విషయానికీ వాదం లేవదీస్తున్నావు. ఆడది బజారుకి వెళ్లి మగాడిలా బేరం చేయటం మన వంశంలోనే తలవంపులయిన పని. నేను నీతో చెప్పేదేముంది? కన్నతల్లి తన బిడ్డలపై ఈగ వాలినా ఊరుకోలేదు. రేపు నలుగురూ నిన్ను గురించి చెడుగా చెప్పుకుంటే నే నెందుకోనయినా దూకవలసి వస్తుంది!"

తల్లి మాటలు వింటూనే జయప్రద నిర్వాక్కు అయింది.

"నెయ్యి, అక్కయ్యా!" భారతి.

"అబ్బ! ఎంతసేపిలా కూచోటం? తొందరగా వెయ్యవే!" రమణి రాగాలు.

"ఇంకెప్పుడు నెయ్యి వేసేది? నేను తినటంకూడా అయిపోతూంటే!" తమ్ముడు.

ముగ్గురికీ ఏం సమాధానం చెప్పాలో తెలీక జయప్రద మౌనంగా నిలబడి పోయింది.

సుందరమ్మ విసుక్కుంది.

"అబ్బ! ఏం పిల్లలో రామచంద్రా! ఒక్కపూట నెయ్యి లేకపోతే సర్దుకుపోకూడదూ? ఏమిటో గోల? ఆకలేసిన వాళ్లకు నెయ్యి లేకపోతే గొంతు దిగదా అన్నం? నోరు మూసుకుని తింటే తినండి. లేకపోతే లేచిపోండి!"

చిక్కమొహాలేసుకుని మారు మాట్లాడక మిగిలిన అన్నం తింటూన్న వాళ్లను చూస్తూంటే జయప్రద కడుపులో కెలికినట్లయింది. ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో చూస్తూ అక్కడ ఉండలేక అవతలికి వెళ్లిపోయింది.

• • •

"అక్కయ్యోవ్! ఉత్తరాలు వచ్చినాయేవ్!" భారతి పరుగున వచ్చి ఇచ్చింది ఉత్తరాల్ని. రెండూ ఇన్‌లాండ్ లెటర్సే. ఒకటి జగదీష్‌దస్తూరి. రెండోది రామ్మూర్తిది. మొదట రామ్మూర్తి రాసిన ఉత్తరం చింపింది జయప్రద.

"బ్ర. వే. నాన్నగారికి నమస్కారములతో రామ్మూర్తి రాసేది.

క్రిందటి నెలలో కాలేజీఫీజు ఆలస్యంగా పంపుటచే ఫైన్ కట్టవలసి వచ్చింది. ఆ కారణమువలన నా ఖర్చులు తప్పనిసరిగా తగ్గించుకున్నాను. సాధ్యమైనంత పొదుపుగానే గడుపుతున్నాను. మీకు ముఖ్యముగా వ్రాసే విషయమేమిటంటే మీరేమీ అధైర్య పడవద్దు! జయను శ్రద్ధగా చదువుకోమని చెప్ప వలసినది. ఈ ఏడాదితో నా చదువు పూర్తి అయిన పిదప మనకెట్టి ఇబ్బందీ ఉండదు. శాయశక్తులా కష్టపడి చదువుతున్నాను. బావగారి అభీష్టప్రకారం జయను బి. ఏ. డిగ్రీతో అత్తగారింటికి సాగనంపుటకు సంసిద్ధులమని ఆతనికి తెలియజేయండి. అవసరమైన ఆవేశాలతో దాని జీవితాన్ని కల్లోల పరచవద్దు. జయ మనసు క్షోభిస్తే మనకు జయప్రదం కాదు. ఈ నెల మీరు డబ్బు పంపనవసరం లేదు. నేను ఇక్కడ కొన్ని ట్యూషన్లు కుదుర్చుకో ప్రయత్నిస్తున్నాను. అమ్మ, చిరంజీవులు క్షేమమని తలచెదను.

చిత్తగించవలెను.

—రామ్మూర్తి."

'అన్నయ్యా!' అనుకున్నది ఆప్యాయతగా.

'అన్నయ్యా! నీ కున్న విశాలదృక్పథంలో నాలుగో వంతయినా మీ బావగారికి ఉండిఉంటే మన కీ సమస్యలు ఉత్పన్నమయి ఉండేవి కావు. ఇంత అశాంతితో మనసు చెడిపోయేది కాదు!' అనుకున్నది రామ్మూర్తిని తలుచుకుని. ఆర్ద్రతవల్ల చెమ్మగిల్లిన కళ్లను తుడుచుకుని రెండో ఉత్తరం చింపింది.

"జయప్రదకు,

బాగా చదువుతున్నావనుకుంటాను. నీ కీ ఉత్తరం రాయడానికి గల ముఖ్య కారణం నా కర్జంటుగా రెండు వందల రూపాయలు కావలసి వచ్చినవి. ఈ మధ్య మీ నాన్న ఇల్లు బేరానికి పెట్టారని విన్నాను.

(తరువాయి 55 వ పేజీలో)






జాలి ఇప్పుడు చేతిలో బాగా ఉంది ఉంటుందను కుంటాను. నాకీ డబ్బు పంపించటానికి అత్యంతకాలం పెట్టక త్వరగా పంపించుటకు ఏర్పాటు చేయగలవు.
—జగదీష్."

ఉత్తరాలు మడిచి డ్రాయర్లో పడేసింది. అస్తవ్యస్తమైన మనసుతో పడక కుర్చీలో వాలుగా పడుకుంది.

'భార్యఅంటే డబ్బు ప్రధానమైన ఈ మనిషితోనే ఇక భావిజీవితం గడపాలేమో! తనో వ్యక్తిత్వమున్నా, ఉద్యోగం చేసి సంపాదిస్తున్నా భార్య పక్షం పెట్టుకుని మామగారి ప్రాణాలైనా తీసుకోటానికి సిద్ధపడే ఈ మగాడికులు ఇవ భర్త! ప్రాణేశ్వరుడు, జీవితేశ్వరుడు!

'భగవంతుడా!

ఏమి జీవితాలయ్యా ఇవి? ఏ ఆశ చూసుకుని జీవించాలి? ఏ ఆధారంతో మనసు చిక్కబట్టుకునేది? ఎంత ఆలోచించకూడదనుకున్నా నన్ను ఆలోచనా మయంలోకి తోసేస్తున్నాయీ పరిస్థితులు!'

జగదీష్ ఉత్తరాలు అతని చర్యలూ జయప్రద మనసులో భర్తగా అతనిపట్ల ఉన్న గౌరవాన్ని, అనురాగాన్ని దూరం చేయసాగాయి. క్రమక్రమంగా 'జగదీష్' అంటే ఏ విధమైనా విలువలేని మామూలు మనిషిలా తయారయాడు ఆమె దృష్టిలో.

సాయంత్రం తిరిగివచ్చారు జగన్నాథంగారు. వెళ్ళిన పని ఎంతవరకు విజయవంతమయిందో ఆయన వాలకమే తెలుపుతోంది. గంభీరంగా ఉన్న ఆయన్ని పలకరించటానికి భార్య, పిల్లలు సాహసించలేకపోయారు. నిస్సారంగా, నిస్పృహగా వరండాలోని వాలుకుర్చీలోనే ఉండిపోయారు జగన్నాథంగారు. ఓ అరగంట తరవాత కూతుర్ని కేకేసి "ఉత్తరాలు వచ్చినాయా ఏమన్నా?" అంటూ అడిగారు. జయప్రద రెండు ఉత్తరాలు తెచ్చిచ్చింది తెచ్చి. చదివిన జగన్నాథంగారు కొయ్యలా ఉండిపోయారు కొన్ని క్షణాలదాకా! పరిస్థితులు, ఒత్తిడులు ఎక్కువై చెయ్యిస్తే ఇక గోడకేసి బాదుకోవాలనిపించింది. చదివిన ఉత్తరాన్ని లోపలికి పట్టుకెళ్తున్న కూతుర్ని పట్టుకుని అన్నారాయన.

"మరేమిటి పుస్తకాలు కొన్నావా?"

"ఏం పుస్తకాలు, నాన్నా?" అని ఓ క్షణం తెల్లబోయి మరుక్షణమే గుర్తువచ్చిన దానిలా "ఓహో! అవా! లేదు . . . తెప్పించాలి" అన్నది మెల్లిగా ఆడుతే స్వరంతో.

కూతురివైపు ఓ సారి పరీక్షగా చూసి, నిట్టూరుస్తూ—

"జీవితంలో దురదృష్టం కళ్ళు తెరిచినప్పుడు పరిస్థితులు కావాలా కాస్తాయి! మన ఇక్కట్లకు [illegible]. ఒక్కటీ కొంటావని ముందుకే రాలేదు. ఇప్పుడిక డబ్బు ఎలా పంపించేది?" కొంచెం స్వగతంగా, ఇటు కూతురికి సమస్య బోధపరిచేలా అన్నారాయన.

"ప్రస్తుతం పంపించలేమని వ్రాయి, నాన్నా!"

"ఎలా రాసేదమ్మా? నోరు విడిచి అడిగాక ఉండి రాస్తే ఎలా లేదని అనుకుంటాడమ్మా? నీ జీవితం దృష్టిలో ఉంచుకోవద్దూ? ఏమి వచ్చినా ఏం జరిగినా మనకే కదమ్మా కష్టం?"

# నిర్ణయం

(39 వ పేజి తరువాయి)

జయప్రద ఓ క్షణం నిశ్శబ్దంగా నిలబడింది. మరుక్షణం ఏదో ఆలోచించుకున్న దానిలా అన్నది.

"మనమిలా భయపడి పంపించినప్పుడల్లా వారి దృష్టిలో మరికొంచెం అలుసయిపోతాం నాన్నా! పంపించటం అంటూ మొదలుపెడితే ఇక దానికి అంతు అంటూ ఉండదు. ఇన్ని సమస్యలూ ఇన్ని వ్యథలూ నా గురించే కదా నాన్నా?" బాధగా అంటూన్న కూతుర్ని చూస్తూ గబుక్కున లేచి కూర్చున్నారాయన.

"అలా అనుకోకమ్మా! నీ జీవితం కొత్త కళలతో శోభిల్లటమే మాకు కావలసింది. ఇంటికి పెద్దపిల్లవు. నీ బాధ, నీ దుఃఖం మాకు క్షేమంకాదు తల్లీ! ప్రయత్నిస్తాను. ఎక్కడైనా దొరక్కపోతుందా?"

"నాన్నా! నేనో మాట చెబుతాను. నువ్వు కంగారు పడి అపార్థం చేసుకోవద్దు. నువ్వు డబ్బు పంపకు! ఏం జరుగుతుందో చూద్దాం! డబ్బుతో మనసుల విలువల్ని జమకట్టే మనిషిలో ఏనాటికయినా మానవత్వం మేలుకోదా? నువ్వనవసరంగా అశాంతి పెంచకు!"

"అంత కఠినంగా ప్రవర్తిస్తే ఎవరికి నష్టం?"

"ఇందులో లాభనష్టాల ప్రసక్తి లేదు నాన్నా! ఏవిధమైన సమస్య ఏరూపంలో ఉత్పన్నమయినా దాని గురించిన కష్టసుఖాలు ఇరువురికీ సమానంగానే వర్తిస్తాయి. ఆడపిల్లలోని మృదుత్వాన్ని అలుసు తీసుకుని ఆటలాడ ప్రయత్నిస్తే అవరకాలే అవుతుంది! కానీయ్. నా గురించి నాకు బెంగలేదు నాన్నా. అంతో ఇంతో చదువు చెప్పించావు. జీవితంలో స్థిరపడాలని నీ శక్తి అంతా ధారపోశావు. నీ ప్రయత్నలోపం జరగలేదు. విధి వక్రించినప్పుడు నువ్వేం చేస్తావు? ఇక చేయవలసినదంతా నేను చేస్తాను." ఆవేశంతో

సన్నిధి
ఫోటో— ఎమ్. క. రంగస్వామి అయ్యంగార్
(మద్రాసు – 18)





ఆమె ముఖం అరుణిమ దాల్చింది. కూతుర్ని చూసి భయవిహ్వలుడై కంగారుగా అన్నారు,

"ఏమిటమ్మా ఇది? ఏం జరిగిందని? అతను డబ్బు పంపమనగానే ఇంతలా మనసు పాడు చేసుకోవాలా? నువ్వీ విషయాలు పట్టించుకోకు తల్లీ. నే ఎలాగో పరిష్కరిస్తాను. నువ్వు చదువుమీద శ్రద్ధ. . ."

"నాన్నా! ఇంక నిర్ణయాలు నా మనస్సును చెదరగొట్టలేవు. నే నింక చదవను! చదవలేను."

తండ్రీ కూతుళ్ల కంఠస్వరాల్లోని తీవ్రత, ఆందోళన గమనించిన సుందరమ్మ గాభరాగా వచ్చింది వరండాలోకి.

"ఏమిటండీ ఈ గంద్రగోళం? ఇంట్లోకి రారాదూ? లోపల మాట్లాడుకోవచ్చును. నలుగురూ వింటారన్నా తెలియదూ?"

జయప్రద రెక్క పుచ్చుకుని ఇంట్లోకి తీసుకు వచ్చింది. జగన్నాథంగారు లోపల హాల్లోకి వచ్చారు. శాంతానికీ, సహనానికీ, మృదుస్వభావానికీ నిలయమైన జయప్రద ఇలా వింతగా, కొత్తగా మాట్లాడటంతో జగన్నాథంగారి మనస్సు ఆవేదనతో అలమటించింది.

ఎన్ని బాధలు పడ్డా, ఎన్ని అవమానాలు సహించినా కూతురి బ్రతుకు చిగురించాలనీ కూతురికాపురం బాగుపడాలనీ ఒక్కటే ధ్యేయంతో ఇన్ని విధాలా ప్రయత్నిస్తూంటే జయప్రద మాటలు ఆయన ధ్యేయాన్ని ఛేదిస్తున్నాయి. కూతురికి ధైర్యం అందించాలనే ఉద్దేశంతో మెత్తగా అన్నారాయన.

"అమ్మాయ్ జయా! నువ్విలాంటి విషయాలు మనసుకు పట్టించుకోకు తల్లీ. అన్నీ నేను చూసుకుంటాను. నువ్వేం దిగులు పడకు. తొందరపడి అల్లుడి ఆగ్రహానికి గురికావద్దు. అరిటాకు ముల్లుమీద పడినా ముల్లు అరిటాకుమీద పడినా నష్టం అరిటాకుకే! స్త్రీ జీవితం అరిటాకులా సున్నితమైనదమ్మా!"

జయప్రద నవ్వింది మెల్లిగా. ఆ నవ్వులో నిరాశ, నిస్పృహ స్పష్టంగా వ్యక్తమైనాయి.

"నాన్నా! నేను ఆడదాన్ని గనక నా మాటల్ని లక్ష్యం చేయక తోసివేస్తున్నావు. అంతేగాని సరిగా ఆలోచించటం లేదు. మనము తిరిగి పోకుండా ఉండాలే గాని తరవాత ప్రయోజనం శూన్యం నాన్నా! అల్లైనా మారింతగా భయపడి అతనో దేవుడిలా చూస్తున్నారు కనకనే ఇన్ని ఈ ఇక్కట్లు!"

"నీ కర్థం కాదులేమ్మా! నువ్వూ ఓ మగపుట్టుక పుట్టి నీ కూతురి కిలాటి జటిలమైన సమస్య తలెత్తితే ఆ బాధ అనుభవం అవుతుందమ్మా! నీ కేం తెలియదు. నువ్వింకా చిన్నదానివి. నువ్విలాంటి విషయాల్లో జోక్యం కలగజేసుకోకు!"

"ఎందుకు నాన్నా నన్ను మోసగించాలని ప్రయత్నిస్తావు? నే నింకా వయసులో చిన్నదాన్నే కావచ్చును. అనుభవాల్లో ఆలోచనల్లో తలపండిందాన్ని నాన్నా!"

"ఏమిటో నీకే చెప్పి? చిన్నప్పటినించి చూస్తున్నాను. ఒకటే ధోరణి. పెద్దవాళ్ళం మా పాట్లేవో మేం పడతాం! నోరు మూసుకుని చూస్తూండు!"

మందలిస్తోన్న తల్లివైపు నిస్తేజంగా చూసి నెమ్మదిగా కదిలి వెళ్లిపోయిం దక్కడినించి జయప్రద.

ఆలోచనలతో తల వేడెక్కి నొప్పి మొదలైంది. 'నిజమే. అమ్మ చెప్పింది నిజమే! నిజంగానే పిచ్చి పట్టింది తనకి. బ్రతుకంతా అంధకారమై పోయినట్లు, తను నడవవలసిన మార్గమంతా ముళ్లతో నిండినట్లు ఊపిరి సలుపని ఆలోచనలతో ప్రతి నిమిషం భయంకరంగా గడుస్తూంది. ప్రతి విషయమూ మేరువులా కనిపిస్తూంది. ఎందుకని? అన్ని విషయాల్నీ తేలికగా ఎందుకని తీసుకోలేక పోతూంది? ఎంత సరిపెట్టుకుందామన్నా భర్తగా అతన్నెందుకు గౌరవించలేక పోతూంది? అతనే ఇలా చేసుకున్నాడా? లేక తన భావనల్లోని లోపమా? ఓహో ఈ ఆలోచనలు ఎంతకీ వదలవు! ఈ అశాంతి ఎన్నటికీ తొలగదు.'

• • •

చదువుమీద ఎంత దృష్టి నిలుపుదామన్నా ఏకాగ్రత కుదరటం లేదు జయప్రదకు. పుస్తకం తీసుకోగానే ఏవేవో ఆలోచనలు, అశాంతి, బాధ, నిర్లిప్తత, నిరుత్సాహం! చూపులు అక్షరాలపై నిలిచినా మనసెక్కడో విహరించేది. వీటికి తోడుగా మధ్య మధ్య జగదీష్ ఉత్తరాలు దుస్సహమైన మనోవ్యథకు గురిచేసేవి. హృదయంలో అగ్నిపర్వతాలు భగభగ మంటున్నా మనస్సు నిర్వేదంతో లావాకుమల్లే కుతకుత లాడుతున్నా నిర్మలమైన ఆకాశం మాదిరి నిండైన నవ్వుతో నిశ్చలంగా ఉండగలుగుతారు కొంతమంది. ఎన్ని విధాల ప్రయత్నించినా గాంభీర్యం నటించలేక పోతూంది. జయప్రద. తల్లికో, తండ్రికో దొరికి పోతూంది. ''అలా ఉన్నావేమిటే?'' అని తల్లి ప్రశ్నిస్తే ''అసలు తిండి తిని నిద్రసరిగ్గా పోతూందా?'' అని తండ్రి నిలదీసి అడుగుతున్నాడు. ఇద్దరికీ తలాతోకా లేని జవాబు లిచ్చి తప్పించుకో ప్రయత్నించేది జయప్రద.

ఆ రోజు వచ్చిన ఉత్తరం చదివి నిట్టూర్చింది జయప్రద. 'కొద్ది కొద్దిగా మనిషిని చంపటమంటే ఇదే కాబోలు! ఒక్కసారిగా చంపేస్తే మనిషికి బాధే లేదు!' ఎంత వద్దనుకున్నా చూపులు తిరిగి ఉత్తరం వైపు మరలినాయి.

''పరీక్షలు సమీపిస్తున్నాయి. నీ చదువెట్లా సాగుతూంది? బహుశః బాగానే చదువుతున్నావను కుంటాను. ఎందుకంటే నీ చదువుమీదే నీ భవిష్యత్తు ఆధారపడి ఉన్నది కదా! మీ నాన్న పంపించిన రెండు వందలు నాకు అక్కరకు పనికి వచ్చినాయి. ఖర్చయి పోయినాయి. మరో రెండు వందలు ప్రయత్నించి పంపించగలవా? గలవు. నాకు తెలుసు! నాకు తెలిసినదేమిటో నీకూ తెలుసు!

ఉంటాను.

జగదీష్.''

'చదువు సంస్కారం ఉన్న యువకుడు, బాధ్యతాయుతమైన ఉద్యోగం గల వ్యక్తి. భార్యపట్ల నిర్మలమైన ప్రేమాభిమానాలను కలిగి ఉండవలసిన గృహస్థు. ఇంత హీనంగా బాధ్యతారహితంగా, ఒక నేరస్థుడిని అనుక్షణమూ బెదిరించే బ్లాక్‌మెయిలర్‌లా ప్రవర్తించటం ఎంత సిగ్గుచేటు! ఛీ ఛీ! అతను తన భర్త అన్న విషయమే నవనాడులూ కుంగేలా చేస్తూంది. ఇంకెలా సహించటం? అతనితో భావి జీవితం ఇంకెలాంటి నరకసదృశమో! ఇంత భయంకర మైన అతని వ్యక్తిత్వం భరించగల శక్తి తనలో ఉన్నదా! చటుక్కున లేచి డ్రాయర్ తెరిచి పెన్ను కాగితం తీసుకుంది. ఒక్క నిమిషం విస్ఫారితనేత్రాలు మూసుకుంది. మరుక్షణమే పెన్ను కాగితంమీద పరుగులెత్తించింది.

''శ్రీ జగదీష్ గారికి.

ఇలాంటి ఉత్తరం ఎప్పుడో ఒకప్పుడు మీకు వ్రాయవలసి వస్తుందని నాకు తెలుసు. ఎన్నాళ్లనుంచో వ్రాయాలని ప్రేరణ కలిగినా ఏ మూలనో దాక్కుని ఉన్న ఆడదాని సహజ బలహీనతలు నన్ను నిర్బంధించి అశక్తురాలిని చేసినాయి.

ప్రతి మనిషికీ ఆత్మ, మనసు అనేవి ఉంటా యంటారు. మిగతా మనుషుల మాట అటు ఉంచి ముఖ్యంగా మీ విషయంలో ఇవి మృగ్యం అని అనటానికి సాహసిస్తున్నాను. దీనికి సాక్ష్యం ఇన్నాళ్ళు మీరు వ్రాస్తున్న ఉత్తరాలు, చర్యలే! ఏ ఒక్క దుఃఖితుని బాధవిన్నా మనసు ద్రవిస్తుంది. ఏ బాధాకరదృశ్యం చూసినా హృదయం చెదిరిపోతుంది. దీనికి కారణ మేమంటారు? మానవత్వం!

బహుశః ఈ మాటకు అర్థం మీకు తెలిసి ఉండదు. అవును! కళ్లముందు స్వార్థపు పొరలు కమ్ముకుని ఉండిన మీకు ఏమి చెప్పినా, ఏమి చూపినా వ్యర్థమే.


భావిలో మీతో గడపబోయే జీవితాన్ని ఊహించు కుని మనసునిండా వెన్నెల్లి మల్లెల్ని పండించుకున్నాను. కన్నుల్లో వేయి జ్యోత్స్నలు వెల్గి నిరియగా మీకోసం నిరీక్షించాను. నా ప్రతీక్ష ఫలించపోతూండని మురిసి పోతున్న నాకు మీ ప్రవర్తన ఓ గొడ్డలిపెట్టు. మీ ఉత్తరాలు ఆశనిపాతాలు. భార్యను భార్యగా గుర్తించ లేని ఆదరించలేని మీకు డబ్బే ప్రధానం. ఆ డబ్బును గురించి ఇవతలి వ్యక్తులు ఎన్ని యాతనలు పడినా మీ కవసరం లేదు. మీ పట్టుదలకు కళ్లు చెవులు లేవు. మీ స్వార్థానికి మూలం రాక్షసత్వం!

స్వార్థంతో కూడుకున్న సుఖం సుఖం కాదు. ఆ సుఖానికి సంతృప్తి అనుభూతులు ఉండవని నేను గ్రహించాను. మీయందనురక్తి గల నా మనసు విరిగిపోయింది. క్షమించండి. ఇప్పుడు నేను మీ భార్యను కాను. కనకనే మీమీద ఇంత ధైర్యంగా అభియోగాలు చేయగలుగుతున్నాను. అవును. మీ భార్యను కాను. మీ భార్యగా ఎదురుతెన్నులు చూసిన జయప్రద చచ్చిపోయింది.

మిగిలింది పట్టి జయప్రద: ఈ జయప్రద రాగద్వేషాల కలితమైంది. ఒక్కటే ధ్యేయం, చదివే పరీక్ష పాసవాలి. తన భావిబ్రతుకులో భర్త సాన్నిహిత్యంకోసం కాదు. తన వ్యక్తిత్వాన్ని నిలుపుకుని తనవల్ల చితికిపోయిన సంసారాన్ని పునరుద్ధరించటానికి! అవును. నేను ఉద్యోగం చేస్తాను. అమ్మా నాన్నల బాధ ఉపశమింపచేస్తాను. నా జీవితంలో నేను పోగొట్టు కునేదేమిటో నాకు పూర్తిగా తెలుసు. దానికి నేను బాధపడటం లేదు, దిగులు చెందటం లేదు. ఒక విధంగా సంతోషిస్తున్నానుకూడా. సమస్యల సంకీర్ణతలో చిక్కుకుని ఇన్నాళ్లూ పడ్డ వ్యథ చాలు! ఇక ముందు బ్రతుకు పూలబాటలా చేయ సంకల్పించాను. నా నిర్ణయానికి తిరుగులేదు. ఏ బెదిరింపులూ అర్థింపులూ నన్ను కదిలించలేవు. నా దృఢమైన సంకల్పం ఒకనాటి నిర్మితం కాదు. గత ఆరు నెలలుగా ప్రతి క్షణం ఆలోచించి ఆలోచించి సమస్యల్ని మథించి రూపొందించిన నిర్ణయమిది. చివరిసారిగా వ్రాసే విషయం ఏమంటే ఇకనించి ఉత్తరాలు మీరు వ్రాయనవసరం లేదు. జీవితేచ్ఛ నశించేలా చేసిన మీ ఉత్తరాలు ఇక ఎవరిలోనూ సంచలనం కలిగించ లేవు. ఈ ఉత్తరం చదివి మీరు విచారించినా పరివర్తన కలిగి నన్ను స్వీకరింప ప్రయత్నించినా నిష్ఫలమే. ఎందుకంటే నేను వెనకటి జయప్రదను కాను గనక. మీకోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు తెన్నులు చూసిన జయప్రద ఇక లేదని మరోసారి గుర్తు చేస్తున్నాను. మీరు ఎన్ని విధాలా ప్రయత్నించినా మీతో వైవాహికజీవితం గడపలేనని వ్రాస్తున్నందుకు విచారించటం లేదు. నా నిర్ణయంవలన కలిగే లాభ నష్టాలను భరించటానికి నేను సిద్ధంగా ఉన్నాను.

సెలవ్.

జయప్రద.'' ★



నీరూ నీడా ఫోటో — కె. వి. ఎస్. శర్మ (నెల్లూరు)